# WEC - PRATIBHA LAKSHMI (2022 - 2023)

నవతెలంగాణ

డుదాం అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, శారద, భారతి, మనీషా, తదితరులు పాల్గొన్నారు. ప్రవేశపెట్టే వరకు అన్ని వర్గాలను కలుపుకుని నిరసనలు చేస్తామన్నారు.

## మహిళలపై సైబర్ నేరాలను అడ్డుకోవాలి

### ఉస్మానియా వైద్యురాలు డాక్టర్ ప్రతిభాలక్ష్మి

**నవతెలంగాణ-ధూల్‌పేట్**

మహిళలు, అమ్మాయిలపై సైబర్ నేరాలను అడ్డుకోవాలని ఉస్మానియా వైద్యురాలు, 'వీ ఫర్ విమెన్' సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ప్రతిభాలక్ష్మి అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల చరిత్ర విభాగం, ఎన్ఎస్ఎస్, డబ్ల్యూఈసీ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డిజిటల్ టెక్నాలజీని అడ్డం పెట్టుకుని అనేకమంది ఫోటో మార్ఫింగులకు పాల్పడి మహిళలు, అమ్మాయిలను వేధింపులకు గురి చేస్తున్నారనీ, అలాంటి ఆకతాయిలను ధైర్యంగా ఎదుర్కొని చెక్ పెట్టాలన్నారు. ఈ డిజిటల్ యుగంలో ఫోటో మార్ఫింగ్ వేధింపులు ఎక్కువయ్యాయనీ, బాధితులకు అవి మరణశాసనాలు రాస్తున్నాయని చెప్పారు. మహిళలు, అమ్మాయిలు ఇలాంటి వేధింపుల గురించి సైబర్ క్రైమ్ విభాగంలో ఫిర్యాదు చేయటం ద్వారా



సత్వరమే న్యాయం పొందటమే కాక, అలాంటి నేరాలకు పాల్పడే వారి ఆటలకు అడ్డుకట్ట వేసి మరెవరూ వారి బారిన పడకుండా ఆపాలని అన్నారు. వీలైనంతవరకు సామాజిక మాధ్యమాల్లో తమ వ్యక్తిగత ఫోటోలను పెట్టకపోవడమే మంచిదని సూచించారు. కళాశాల విద్యార్థులంతా సైబర్ నేరాలకు, ముఖ్యంగా ఫోటో మార్ఫింగ్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కోసం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ప్రారంభించిన కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలనీ, తమకు సమస్య ఎదురైతే భయపడి కుంగిపోకుండా తల్లితండ్రులతో, అధ్యాపకులతో చెప్పి సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇదే కార్యక్రమంలో 'ప్రాణదాత' పేరుతో మన చుట్టుపక్కల ఎవరైనా గుండె పోటు, పాము కాటు, మూర్ఛ, విద్యుత్ షాక్, అగ్ని ప్రమాదం, రోడ్డు ప్రమాదం వంటి ఆపదలలో చిక్కుకుని ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు చేయాల్సిన ప్రాథమిక చికిత్స, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఐజాజ్ సుల్తానా మాట్లాడుతూ ప్రాథమిక చికిత్స తెలుసుకుంటే 'ప్రాణదాత'లు అవుతారని చెప్పారు. కార్యక్రమ సమన్వయ కర్త డాక్టర్ సుదక్షిణ మాట్లాడుతూ రోజురోజుకూ పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల ఎన్ఎస్ఎస్ వలంటీర్లను, విద్యార్థులను అప్రమత్తంగా ఉంచటం కోసం ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి.శ్రీదేవి, డాక్టర్ జయా కాగడా, డాక్టర్ కృష్ణ వేణి, డాక్టర్ కృష్ణ చంద్ర, డాక్టర్ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

---

03 శనివారం 25.02.2023 www.dishadaily.com




అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఓయూ డాక్టర్ ప్రతిభాలక్ష్మి

## మహిళలపై సైబర్ నేరాలను అడ్డుకోవాలి

### ఉస్మానియా వైద్యురాలు డా.ప్రతిభాలక్ష్మి

**దిశ, చార్మినార్ :** డిజిటల్ టెక్నాలజీని అడ్డంపెట్టుకుని అనేకమంది ఫొటో మార్ఫింగులకు పాల్పడి మహిళలు, అమ్మాయిలను వేధింపులకు గురిచేస్తున్నారని, అలాంటి ఆకతాయిలను ధైర్యంగా ఎదుర్కొని చెక్ పెట్టాలని ఉస్మానియా డాక్టర్ ప్రతిభాలక్ష్మి అన్నారు. కళాశాల విద్యార్థులంతా సైబర్ నేరాలకు, ముఖ్యంగా ఫొటో మార్ఫింగ్ నేరాల పట్ల ప్రజలలో అవగాహన కోసం ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ సిటీ కళాశాల చరిత్ర విభాగం, ఎన్ఎస్ఎస్, డబ్ల్యూఈసీ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రతిభాలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ..ఈ డిజిటల్ యుగంలో ఫొటో మార్ఫింగ్ వేధింపులు ఎక్కువయ్యాయని, బాధితులకు అవి మరణశాసనాలు రాస్తున్నాయని అన్నారు. మహిళలు, అమ్మాయిలు ఇలాంటి వేధింపుల గురించి సైబర్ క్రైమ్ విభాగంలో ఫిర్యాదు చేయడం ద్వారా సత్వరమే న్యాయం పొందటమే కాక, అలాంటి నేరాలకు పాల్పడే వారి ఆటలకు అడ్డుకట్ట వేసి మరెవరూ వారి బారినపడకుండా ఆపాలని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాలభాస్కర్ మాట్లాడుతూ..సైబర్ నేరాల పట్ల విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని, తమకు సమస్య ఎదురైతే భయపడి కుంగిపోకుండా ఫిర్యాదు చేయాలని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డా.ఐజాజ్ సుల్తానా మాట్లాడుతూ.. ప్రాథమిక చికిత్స తెలుసుకుంటే 'ప్రాణదాత'లు అవుతారని అన్నారు. కార్యక్రమంలో డా.వి.శ్రీదేవి, డా.జయా కాగడా, డా.కృష్ణవేణి, డా.కృష్ణ చంద్ర, డా.తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

Sat, 25 February 2023

---

ABN ఆంధ్రజ్యోతి

## సోషల్ మీడియా ఖాతాల్లో ప్రొఫైల్ పిక్ పెట్టొద్దు

● వి ఫర్ ఉమెన్ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ప్రతిభాలక్ష్మి

**చార్మినార్ ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి):** టెక్నాలజీని అడ్డం పెట్టుకుని మహిళలు, అమ్మాయిల ఫొటోలను మార్ఫింగ్ చేసి వేధింపులకు పాల్పడుతున్న ఆకతాయిలను ధైర్యంగా ఎదుర్కొని చెక్ పెట్టాలని డాక్టర్ ప్రతిభాలక్ష్మి పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రభుత్వ సిటీ కళాశాల చరిత్ర విభాగం, ఎన్ఎస్ఎస్, సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో "వి ఫర్ ఉమెన్" సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ప్రతిభాలక్ష్మి మాట్లాడారు. సామాజిక మాధ్యమాల్లో తమ వ్యక్తిగత ఫొటోలను పెట్టకపోవడమే మంచిదని ఆమె సూచించారు. ఫొటోలను మార్ఫింగ్ చేసి వేధించేవారిపై బాధితులు వెంటనే సైబర్ క్రైమ్ విభాగంలో ఫిర్యాదు చేయాలని తెలిపారు. కళాశాల విద్యార్థులంతా సైబర్ నేరాలకు, ముఖ్యంగా ఫొటో మార్ఫింగ్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కళాశాల ప్రిన్సిపాల్ పి.బాల భాస్కర్ ప్రారంభించారు. అనంతరం 'ప్రాణదాత' పేరుతో మన చుట్టుపక్కల ఎవరైనా గుండె పోటు, పాము కాటు, మూర్ఛ, విద్యుత్ షాక్, అగ్ని ప్రమాదం, రోడ్డు ప్రమాదం వంటి ఆపదలలో చిక్కుకుని ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు చేయాల్సిన ప్రాథమిక చికిత్స తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఐజాజ్ సుల్తానా, కార్యక్రమ సమన్వయ కర్త డా.సుదక్షిణ, డా.వి.శ్రీదేవి, డా.జయా కాగడా, డా.కృష్ణ వేణి, డా.కృష్ణ చంద్ర, డా.తిరుపతి పాల్గొన్నారు.